# ప్రపంచ బ్యాంక్ సహాయం తో " అందరికీ విద్యుత్” పథకం – గృహ, వాణిజ్య మరియు పారిశ్రామిక విద్యుత్ వినియోగదారులకు నిరంతర మరియు నాణ్యమైన విద్యుత్ వ్యవస్థను ఏర్పాటు చేయట పర్యావరణం మరియు సామాజిక ప్రభావం - దాని నిర్వహణ ఉద్దేశం

**తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థలోఅందరికీ విద్యుత్... పథకం అమలు చేయుటకు ప్రతిపాదించి గృహ, వాణిజ్య మరియు పారిశ్రామిక విద్యుత్ వినియోగదారులకు నిరంతర మరియు నాణ్యమైన విద్యుత్ ను నిర్ణీత కాల వ్యవధి లో అందించటమే ఈ పథకం యొక్క ముఖ్య ఉద్దేశం ఈ పథకం అమలు జరుగుటకు అవసరమైన ఆర్ధిక సహాయం కొరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం ద్వార ప్రపంచ బ్యాంక్ ను సంప్రదించడమైనది. ఇందుకు ప్రపంచ బ్యాంక్ రూ .1000 కోట్లు తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థకు ఋణంగా ఇచ్చుటకు అంగీకారాన్ని తెలియజేసింది సంస్థ పరిధిలో గల శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, తూర్పగోదావరి,పశ్చిమ గోదావరి జిల్లాలలో ఈ పథకం అమలుచేయబడును.**

## పథకం విస్తృతి:

ఈ క్రింది అనుబంధ పథకాలు ప్రపంచ బ్యాంక్ ఆర్ధిక సహాయంతో అమలు చేయుటకు ప్రతిపాదించడమైనది. విద్యుత్ పంపిణీ వ్యవస్థను బలోపేతం చేయటం ఈ అనుబంధ పథకాల యొక్క ముఖ్య లక్ష్యం.

1. వ్యవసాయ సర్వీసులకు అధిక వోల్టేజ్ వ్యవస్థను ఏర్పాటు చేయుట (HVDS)
2. కొత్త విద్యుత్ 33/11KV ఉపకేంద్రాల నిర్మాణం.
3. 33 KV లైన్ల అనుసంధానం (ఇంటర్లింకింగ్ )
4. 33/11 KV **విద్యుత్** ఉప కేంద్ర గ్రామాలకు, 24 గంటల 3-Phase విద్యుత్ సరఫరా.
5. సముద్ర తీర ప్రాంతానికీ 50 కి. మీ పరిధిలో గల 33 KV ఫీడర్ల లో మద్యస్తంగా SPUN Poles ఏర్పాటు చేయుట
6. ఇది వరకే DDG / SAS పథకం ద్వారా విద్యుదీకరణ చేయడిన నివాసిత గృహాలకు Grid ద్వారా విద్యుత్ సరఫరా ఏర్పాటు.
7. వామపక్ష ప్రభావిత గ్రామాలకు, 1-Phase విద్యుత్ సరఫరా బదులు 3-Phase విద్యుత్ సరఫరా ఏర్పాటు.
8. విశాఖపట్నం ఆకర్షణీయ నగరం (Smart city) పరిధిలో ఆకర్షణీయ మీటర్లు(Smart Meters) అమర్చుట.
9. విశాఖపట్నం నగర పరిధిలో SCADA వ్యవస్థను ఏర్పాటు చేయుట.
10. **తూర్పగోదావరి, పశ్చిమ గోదావరి జిల్లాల** పరిధిలో **విద్యుత్** 33/11 KV ఉపకేంద్రాల Automation వ్యవస్థను ఏర్పాటు చేయుట.

**ఈ పథకంలో భాగంగా 38 కొత్త విద్యుత్ 33/11 KV ఉపకేంద్రాలను ఏర్పాటు చేయడమైనది.** ప్రస్తుతం **పైన పేర్కొనబడిన వరుస సంఖ్యలోని 3,4,5,6 మరియు 7 పథకాలలో పనులు పురోగతిలో ఉన్నవి.**

## పర్యావరణం మరియు సామాజిక ప్రభావం అంచనా:

ఈ పథకం అమలు చేయుటలో పర్యావరణం మరియు సామాజిక అంశంపై ప్రభావం దాని తీవ్రతను తగ్గించడంలో అవసరమగు విధానాన్ని రూపొందించబడింది. అంతేకాకుండా గిరిజనులు మరియు మహిళలపై దీని ప్రభావాన్ని అంచనా వేయడం జరిగింది. పునరావాసం, భూమి కోల్పోవడం, భూ వినియోగంలో ఉన్న ప్రతికూల అంశాలు, మానవ జీవనంపై ప్రభావం,

సహజ వనరుల వినియోగంలో ఉన్న ఆంక్షలు మొదలగు వాటిపై పూర్తిగా అధ్యయనం చేయడం జరిగింది. వీటికి కావలసిన తగు ఏర్పాట్లు చేయబడినవి.

## ఈ పథకం వలన ప్రయోజనాలు:

వ్యవసాయ పంపు సెట్లకు నాణ్యతమైన విద్యుత్ సరఫరాను అందించుట.

పటిష్టమైన విద్యుత్ సరఫరాను అభివృద్ధి చేయుట.

విద్యుత్ పంపిణీ నష్టాలను తగ్గించుట మరియు విద్యుత్ వ్యవస్థ యొక్క సామర్థ్యాన్ని పెంచుట. విద్యుత్ ను పొదుపు చేయుట.

ప్రజల జీవన విధానాన్ని మెరుగుపరచుట.

## పథకం అమలులో పర్యావరణం మరియు సామాజిక అంశాలపై ప్రభావం - దాని నివారణకు తీసుకునే చర్యలు.

## నిరాశ్రయం-పునరావాసం:

వ్యక్తిగత స్థలాలకు గాని, ఒక సంఘానికి సంబంధించిన భూమికి గాని, వ్యవసాయ భూములకు గాని, అటవీ ప్రాంతాలకు గాని నష్టం కలగకుండా వీలైనంత మేరకు ప్రభుత్వ భూములు మాత్రమే ఈ పథకం అమలుకు సంస్థ వినియోగించుకుంటుంది. ప్రతిపాదిత స్థల మార్పిడి చేయవలసిన సందర్భాలలో కూడా ఈ పద్ధతినే అవలంభించబడును.

స్థల నిర్ణయంలో ఉన్న సౌలభ్యం మరియు అతి కొద్ది వైశాల్యం గల స్థలాలు మాత్రమే వినియోగించే అవసరం ఉన్న దృష్ట్యా నివాసిత ప్రాంతాల వినియోగం గాని, ప్రజలను వేరే ప్రాంతాలకు తరలించే అవసరం గాని సంస్థకు ఏర్పడదు.

## ఆరోగ్య మరియు రక్షణ అంశాలు:

నిర్మాణ దశలో పనిచేసే కార్మికులకు చేరువలో ఉన్న నివాసితులకు అవసరమైన అన్ని రకముల ఆరోగ్య మరియు రక్షణకు సంబంధించిన జాగ్రత్తలను గుత్తేదారు తీసుకునే విధంగా ఒప్పంద పత్రంలో పొందుపరచబడినది.

## ప్రసార మాధ్యమాల జోక్యం:

నిర్మాణ పనులు చేపట్టకముందే, టెలికమ్యూనికేషన్స్, రైల్వే, అటవీ మరియు రక్షణ అధికారుల నుండి అవసరమైన సందర్భాలలో అన్ని అనుమతులను తీసుకోవడం జరిగినది.

## నష్టపరిహారం:

వీలైనంత మేరకు షెడ్యూలు ప్రాంతాలలో ఉన్న స్థలాలను ఈ పథకం అమలుకు తీసుకోవడం జరగదు. అవసరమైతే పంట నష్టానికి గాని, తొలగించిన చెట్లకి గాని రెవెన్యూ అధికారులు నిర్ణయించిన ధరకు యజమానికి నష్టపరిహారం చెల్లించబడును.

## నిర్దేశించిన మార్గంలో చెట్లను తొలగింపు నివారణ:

హరిత ప్రాంతాల వినియోగం వీలైనంత మేరకు నివారించబడును. ఈ ప్రక్రియలో చెట్లను తొలగించే అవసరాన్ని తగ్గించడమే ముఖ్య ఉద్దేశం. చెట్లను తొలగించవలసిన సందర్భాలలో సంబంధిత వ్యక్తుల నుండి గాని, అధికారుల నుండి గాని అనుమతి తీసుకోబడును. ఈ సందర్భంలో కొత్త హరిత ప్రదేశాలు అభివృద్ధి చేయబడును.

## పరిసర ప్రాంతాల సౌందర్య పరిరక్షణ:

దట్టమైన నివాసిత ప్రాంతాలుగాని, అటవీ ప్రాంతాలుగాని లేని మార్గాన్ని నిర్దేశించడం వలన చెట్లను పూర్తిగా తొలగించకుండా వీలైనంత మేరకు కొమ్మలను మాత్రం తొలగించే ప్రయత్నం చేయబడును.

## మురుగు నీటి వ్యవస్థ అడ్డంకులు తొలగించుట:

వరదలు, భూమి, నీరు, కాలుష్యం లేకుండా ఈ పథకం అమలు జరుగుచున్న ప్రాంతాలలో పటిష్టమైన మురుగునీటి వ్యవస్థను ఏర్పాటు చేయబడును. ముఖ్యంగా వర్షాకాలంలో పనులు జరుగుతున్న ప్రాంతాలలో ఎప్పటికప్పుడు తనిఖీ నిర్వహించి మురుగు నీటి వ్యవస్థ సక్రమంగా పనిచేసే విధంగా తగు చర్యలు తీసుకోబడును.